జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 18-9-2025 పేజీలు : 16

# కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపిస్తాం

- బిజెపి బీఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం..
- కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు అత్యధికంగా
- ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను గెలిచి బహుమతిగా అందిస్తాం
- కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారు..
- పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు
- పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా
- మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల..
- శాలువాతో ఘన సన్మానం

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పేర్కొన్నారు. పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ ను వెలిచాల రాజేందర్రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 15లో...



# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం




కరీంనగర్ బ్యూరో ,సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) తెలంగాణ విమోచన దినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని, జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రజలకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది అఖండ భారత్‌లో విలీనమైంది. ఆ మహోత్కృష్ట దినాన్నే ప్రజాపాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, చాకలి ఐలమ్మ, కాళోజీ, దాశరథి కృష్ణమాచార్య వంటి అనేక మంది మహనీయులను స్మరించుకోవాలి. తెలంగాణ ఉద్యమం అనేది స్వేచ్ఛ, అస్తిత్వం కోసం సాగిన దీర్ఘ పోరాట చరిత్ర" అని గుర్తు చేశారు.

మిగతా 7లో...

# రామగుండం ఈఎస్ఐ హాస్పిటల్, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే ఎందుకు స్పందించరు

- ఎంపీ హెూదాలో వివరాలు అడిగితే ఇంత నిర్లక్ష్యమా..
- ఎంపీకే సమాధానం ఇవ్వకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారు
- ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పై ఆగ్రహం వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 17: పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కుగా శ్రీహర్షపై ఫైర్ అయ్యారు.కలెక్టర్ వైఖరి పై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే నా దగ్గర లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం 9లో...

# సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

- ఐబి గెస్ట్ హౌస్ లో గదుల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఐ బి గెస్ట్ హౌస్ గదుల నిర్మాణం పనులు అలాగే పూసాల రోడ్డులో సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు..

మిగతా 15లో...

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

- రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్
- ఎస్సీ వర్గీకరణ, బిసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి
- పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు
- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , సెప్టెంబర్ -17:** పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని , 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు.




**సుల్తానాబాద్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)** తెలంగాణా విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ మండల కేంద్రలోని పూసాల చౌరస్తాలో మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, నిజాం రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి 1947 ఆగస్టు15 న స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణా ప్రాంతం మాత్రం రజాకార్ల మరియు నిజాం రాజుల కబందహస్తాల్లో చిక్కుకుని ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా తెలంగాణ ప్రాంత ప్రజలను చిత్రహింసలకు గురిచేశారని, ఉక్కుమనిషి సర్ధార్ వల్లబాబాయ్ పటేల్ గారు ఆపరేషన్ పోలో పేరుతో నిజాం రాజు మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్17 న భారత దేశంలో విలీన చేయడం జరిగిందన్నారు, అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణాను పాలించిన పాలకులు విమోచన దినాన్ని అధికారికంగా జరపలేదని, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గత మూడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు..ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామని రాజేంద్రప్రసాద్, ఎళ్లేంకి రాజు,చాతరాజు రమేష్, యెగోళపు సదయ్య, యెగోళపు శ్రీనివాస్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్,ఉషన అన్వేష్ యాదవ్, భూసరపు సంపత్, ఎర్రం సంతోష్ రెడ్డి,చిట్టవేని సదయ్య, వడ్లకొండ శశి వర్ధన్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి,ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ స్టేషన్లో జెండావిష్కరణ



**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి పోలీస్ స్టేషన్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురష్కరించుకోని జాతియ జెండాను బుధవారం చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ సమ్మయ్య, హెడ్ కానిస్టేబుళ్ళు వేణు, ముస్తఫా అలీ, బలరాం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పులు తీరలేక ఉరి వేసుకొని ఆత్మహత్య



**ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ ముస్తాబాద్ మండల్**

భూక్య శంకర్ నాయక్ s/ వెంకట్ నాయక్ 55 సేవాలాల్ తండకు చెందినవారు గతంలో తన ఇల్లు కట్టినప్పుడు అయినా అప్పులు ఐదు లక్షలు కాగా అప్పటినుండి అప్పుల గురించి బాధపడుతూ మానసిక పరిస్థితి సరిగా ఉండటం లేక 15 సెప్టెంబర్ రోజున రాత్రి శంకర్ నాయక్ తన పొలం వద్దకు మోటారు పెట్టడానికి వెళ్లి అక్కడనే చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడు అని మృతుడి కుమారుడు తెలిపారు అప్పుల వల్ల బాధపడుతూ మానసిక పరిస్థితి సరిగా లేక ఉరి వేసుకొని చనిపోయాడని మృతుని కొడుకు భూక్య గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు

# మోడీబిగిఫ్ట్ పదవ తరగతి
# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

### బి చికోడు ప్రభుత్వ పదో తరగతి విద్యార్థులు



**ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ ముస్తాబాద్ మండల్**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా ముస్తాబాద్ మండలం చికోడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 16సైకిల్ లను మంగళవారం నాడు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి బిజెపి ముస్తాబాద్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వెంకటస్వామి గౌడ్ , మెతుకు మల్లయ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చిగురు వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమం

**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జాతీయ జెండాను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టించడంతో పండగ వాతావరణం నెలకొందన్నారు. మండలంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 50 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు చేయబడిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రోడ్లు భవనాల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపారు. తదుపరి చేతి రాతలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని చెట్టుపెల్లి సింధును ప్రత్యేకంగా అభినందించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్**



**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంఆర్నకొండ గ్రామం నుండి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు మంజూరు కావడం హర్షనీయమని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మచ్చ రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం సి ఆర్ ఏ ఎఫ్ కింద 50 కోట్లు మంజూరు చేసిందని దీనిలో 40 శాతం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాష్ట్ర వాటాగా కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడంతో రాష్ట్ర వాటా 40 శాతం కేటాయించారని పేర్కొన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందున్నారని అన్నారు. గతంలో వాహన దారులు ప్రజలు ఈ సింగిల్ రోడ్డుపై అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని డబుల్ రోడ్డు నిర్మాణంతో ప్రజలు వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణాలను కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంకి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు మచ్చ రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం లోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న చొప్పదండి మండల ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనానికి ప్రయాణ భారం తగ్గుతుందన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 17** నుండి అక్టోబర్ 25 వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబేద్కర్ నగర్ సిరిసిల్లలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా పాలనాధికారి సందీప్ కుమార్ ఝా ప్రారంభోత్సవం చేశారు మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అన్ని హెల్త్ డిపార్మెంట్లు పాల్గొన్నారు స్క్రీనింగ్ టెస్టులు మరియు ఉచిత మందుల పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలోరాజన్న సిరిసిల్ల జిల్లా ఆయుష్ నోడల్ అధికారిని డాక్టర్ శశి ప్రభ మేడం గారు రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రోగ్రాం అధికారి తిరుపతి గారు వేములవాడ ఆయుర్వేద డిస్పెన్సరీ డాక్టర్ స్వరూప నిజామాబాద్ ఆయుర్వేద డిస్పెన్సరీ డాక్టర్ కళ్యాణి మేడం తంగళ్ళపల్లి ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి దీప్తి మేడం ఫార్మసిస్ట్ పుష్పలత మేడం లావణ్య ఎస్ ఎన్ ఓ సరోజ హజ్ర గారు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి శ్రీనివాస్ పి స్వప్న వేములవాడ డిస్పెన్సరీ యోగా శిక్షకులు వై కృష్ణ రిషిక నిజామాబాద్ డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి అశోక్ పాల్గొన్నారు

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే - పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ప్రభుత్వ విప్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 17: (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09/12/2023న కొలువుదీరింది .గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించింది. 2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు, ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను.మహిళల అభ్యున్నతే ధ్యేయంగా: ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఓ, మెప్మా ఆద్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జీల ద్వారా 23 ఫర్టిలైజర్ షాపులు ప్రారంభించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 7వేల 111 లక్ష్యానికి గాను ఇప్పటిదాకా 1 వెయ్యి 586 యూనిట్లను గుర్తించి 200 కోట్ల బ్యాంక్ రుణాలు ఇవ్వడం జరిగింది. శ్రీనిధి ద్వారా రూ.68 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటిదాకా రూ. 25 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. 5వేల 691 యూనిట్లు లక్ష్యం కాగా, వెయ్యి 607 యూనిట్లు గ్రౌండింగ్ చేయడం జరిగింది. చేయూత పింఛన్లు జిల్లాలో లక్ష 17 వేల 370 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ.25 కోట్ల 73 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది. ఎస్ హెచ్ జీ మహిళలకు చీరలు: సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షల 70 వేల మందికి పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతున్నది.సన్న బియ్యం పంపిణీ: పీడీఎస్ వ్యవస్థ పేదల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. రాష్ట్రంలో 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతున్నది. లక్ష 77 వేల 851 కుటుంబాలు, 5 లక్షల 35 వేల 920 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.నూతన రేషన్ కార్డులు: జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 30 వేల 376 మంది కుటుంబ సభ్యుల పేర్లు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగింది. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది.రైతు రుణమాఫీ: గతేడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు, రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసి.. కొత్త చరిత్ర సృష్టించడం జరిగింది. "ఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించి, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగింది. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించడం జరిగింది. జిల్లాలో 393 మంది రైతుల కుటుంబాలకు 18 కోట్ల రూపాయలు బీమా కింద పంపిణీ చేశాము. రైతు భరోసా కింద లక్ష 26వేల 278 మంది రైతులకు.. 149 కోట్ల 27 లక్షల రూపాయలు పంపిణీ చేశాము. 47 వేల 977 మంది రైతులకు 381 కోట్ల 45లక్షల రుణ మాఫీ చేశాము. రాష్ట్రంలో 7 వేల 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతున్నది. దీని కోసం రూ.16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లించడం జరుగుతున్నది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ. లక్ష 13 వేల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసింది.ఇందిరమ్మ ఇండ్లు: తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. దీనికి రూ.22 వేల 500 కోట్లు వెచ్చించడం జరుగుతున్నది. జిల్లాలో 12 వేల 623 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 7 వేల 927 ఇండ్లు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు, మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు 4వేల 696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మంజూరు చేసింది. 10వేల 234 ఇంటి నిర్మాణ మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేయగా, 5 వేల 305 గృహాలకు లబ్దిదారులు ముగ్గు పోయడం జరిగింది. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 38 కోట్లకు పైగా నేరుగా జమ చేసింది. మహాలక్ష్మీ పథకం: ద్వారా ఆడబిడ్డలకు రూ.6 వేల 790 కోట్లు ఆదా అయ్యింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా రూ. 46 వేల 689 కోట్లు సమకూర్చింది. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 119 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన 315 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు.గృహజ్యోతి పథకం: ద్వారా మార్చి 2024 నుంచి ఆగస్ట్ 2025 వరకు మొత్తం 17 లక్షల 52 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 67 కోట్ల 70 లక్షల లబ్ది చేకూర్చాము. జెగ్గారావుపల్లి, పద్మనగర్, పాపయ్యపల్లి, గుండారం, తిప్పాపూర్(వేములవాడ)లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల కోసం ఎన్.పీ.డీ.సీ.ఎల్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. వైద్యారోగ్య శాఖ : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైద్యారోగ్యంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరిగింది. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచగా, డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ఆగస్ట్ 2025 వరకు 24 వేల 154 మంది రోగులు రూ. 62 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది. జిల్లాలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటిదాకా 4వేల 795 చెక్కుల ద్వారా రూ. 16కోట్ల 85 లక్షలు, అలాగే 275 ఎల్ఓసీల ద్వారా రూ. 5 కోట్ల సాయం అందజేయడం జరిగింది.మత్స్య శాఖ: ధర్తి అబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంపిక చేసిన రుద్రంగి, వీర్నపల్లి నుంచి గిరిజన ప్రాంతాల లబ్దిదారుల నుంచి 82 మంది దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నాయి. ఉద్యోగాల భర్తీ: యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీ.జీ.పీ.ఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిం ది. అలాగే భూ భారతి అమలులో భాగంగా జిల్లాలో అవసరమైన గ్రామ పాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది. పోటీ పరీక్షల్లో రాణించేలా: జిల్లాలోని విద్యార్థులు జాతీయస్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా 39 రెసిడెన్షియల్ విద్యాలయాల్లో అన్ అకాడమీ సంస్థ ద్వారా 25 లక్షల రూపాయలతో ఐఐటీ ఫౌండేషన్, ఐఐటీ-జేఈఈ, నీట్-యూజీ మెడికల్ ఆన్లైన్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతున్నది. మొత్తం 13 వేల 564 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. పనుల జాతర: జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఉపాధి హామీ పథకం, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాల్లో రూపాయలు 7 కోట్ల 80 లక్షల విలువ గల 258 పనులు చేపట్టడం జరుగుతున్నది.చివరి ఆయకట్టుకు నీరు అందించేలా: తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడమని ప్రకటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - నిక్షయ్ మిత్ర కింద 10 మందికి పోషకాహారం పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి )**
మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నిశ్చయిమిత్ర వాలంటరీలు రిజిస్ట్రేషన్లు చేస్తారని వివరించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పది మందికి టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**
భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బుధవారం చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ మాట్లాడుతూ 50 కోట్ల నిధులతో అర్ణకొండ నుండి మల్యాల వరకు 35 కిలోమీటర్ల డబల్ రోడ్ వేయిస్తున్న నరేంద్రమోదీ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సెప్టెంబర్ 17 ,తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, బిసి మోర్చా అధ్యక్షులు



బొడిగె సురేష్, అనూష్,సులువసంతోష్,ప్రశాంత్,అర్ధవెల్లి శ్రీను, పూదరి మధు,బొడిగె ఆదిత్య,జాగిరి రాజేందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షరాలు తలారి రాణి నరసింహులు చే జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రతాప్ రెడ్డి కుంభల యాదగిరి రెడ్డి రాములు రాగం కొమురయ్య మున్నా నాయక్ మామిళ్ల శ్రీకాంత్ కార్యదర్శి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధానినరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్త దానం చేసిన కార్యకర్త



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 17)**
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో బుధవారం రోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు .బిజెపి కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేశారు. సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి రక్తదాన శిబిరాన్ని సందర్శించి పలువురు కార్యకర్తలను అభినందించారు .రక్తదానాన్ని చేసిన చందుపట్ల లక్ష్మారెడ్డి ,సాగ లక్ష్మణ్, దాసరి గణేష్, కన్నబోయిన ప్రకాష్ ,తదితరులు రక్తదానంలో పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ లో పతాకావిష్కరణ



**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**
ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లో బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజేందర్, సభ్యులు రవీందర్, స్వామి, కొమురెల్లి, సాంబయ్య, గ్రెయిన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందం, వ్యాపారులు లక్ష్మీకాంతం, లక్ష్మయ్య, సత్తన్న, విజయ్ కుమార్, మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట వాసిని అభినందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 17)**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం కి చెందిన ఎలగందుల శ్రీనివాసులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ లభించిన శ్రీనివాసు ఆత్మీయ సన్మానం అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంప్రతి శాఖ సలహాదారుడు దరువు ఎల్లన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుర్గం భాస్కర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ప్రజా పాలన దినోత్సవం

**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 17)**



ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం మండల తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ సుజాత మండల అభివృద్ధి కార్యాలయం ఎంపీడీవో సత్తయ్య, మండల వనరుల కేంద్రంలో సర్ఫ్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వివిధ అధికారులు జెండా ఆవిష్కరించారు. అలాగే ఎల్లారెడ్డిపేట లోని బిఆర్ఎస్ పార్టీ , గుండార కృష్ణారెడ్డి, గొల్లపల్లిలో భారతీయ జనతా పార్టీ చెందిన లక్ష్మారెడ్డి పిట్ల శ్రీశైలం , దాసరి గణేష్ ,ఎల్లారెడ్డిపేట ,మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో వివిధ పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి)**



సిరిసిల్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు ప్రజాపరి పాలనలో దినోత్సవం లో భాగంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సకినాల శ్రీనివాస్ జాతీయ పతాకావిష్కరణ చేశారు .ఈ పాఠశాల స్వాతంత్రానికి పూర్వం నుంచి ఉండడం తో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది ఇక్కడ చదివిన విద్యార్థులు తెలంగాణ సాయుధ పోరాటం లో పాల్గొన్నారు

# మైనార్టీ గురుకుల విద్యా సంస్థలో తగ్గించిన జీతాలు

## విధులు బైకాట్ చేస్తూ ప్రిన్సిపాల్‌కి ఉత్తరం అందజేత




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి )**

ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులను బహిష్కరిస్తూ ప్రిన్సిపాల్ కు ఉత్తరం అందించారు మైనార్టీ గురుకుల విద్యాలయ సంస్థల్లో గత 8,9 సంవత్సరాలుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నాము. ఈ సంవత్సరం మాకు జూన్ లో 8 రోజుల జీతం మాత్రమే గవర్నమెంట్ చెల్లించడం జరిగినది అప్పటినుంచి ఇప్పటివరకు దాదాపు మూడు నెలల జీతం చెల్లించలేదు మేము మా సొసైటీ అధికారులను అడుగగా మీరు ఈ సంవత్సరం మీ పేర్లు రెన్యువల్ కాలేదు కావున కొంచెం లేట్ అవుతుందని అన్నారు ఒక నెల గడచిన తర్వాత మరల రెండో నెలలో గవర్నమెంట్ వద్ద బడ్జెట్ సరిపడలేదు అని రెండో నెల గడిపారు ఇది మూడో నెల ఇప్పుడు జీతాలు ఏజెన్సీ వాళ్లకు పంపడం జరిగినది దాంతో పాటుగా గవర్నమెంట్ ఒక జీవో జారీ చేయడం జరిగినది అందులో ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగికి పదివేల నుండి 13 వేల వరకు జీతాలు తగ్గించినట్లుగా జీవో లో ఉంది. గత మూడు నెలలుగా మేము పస్తులు ఉండి. మా పిల్లలకు పస్తులు ఉంచి బయటనుంచి అప్పులు తెచ్చి గడిపాము ఆర్థిక అప్పుల బాధలను దిగమింగుకొని ప్రతి రోజు విధిగా డ్యూటీకి హాజరవుతూ అన్ని పనులు సకాలంలో పూర్తి చేయడం జరిగినది. ఓవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోలు, బస్సు చార్జీలు పెంచుతూ వస్తూ మా జీతాలు తగ్గిస్తే మేము ఎలా బతికేది అసలే అరకొర జీతాలతోటి ఇచ్చినప్పుడు తీసుకుంటూ వర్క్ చేస్తున్నాము మూడు నెలలుగా జీతాలు లేక మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టుగా ఈ గవర్నమెంట్ జీవో అనే టటువంటిది మాకు ఒక గుదిబండల తయారైనది. జీతాలు పెంచేలా జీవో ఉండాలి టీచర్ల గౌరవాన్ని పెంచేలా ఉండాలి కానీ ఇది ఏ గవర్నమెంట్ లో ఏ సంవత్సరం లేనివిధంగా టీచర్లను టీచర్ వృత్తిని అవమానపరిచేలా జీవో వచ్చింది వెంటనే దీనిపై గవర్నమెంట్ స్పందించి మరల ఇదివరకు ఉన్న జీతాలని చెల్లించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. లేకపోతే మేము ఉద్యమాన్ని ఉధృతం రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని తెలియజేస్తున్నాం

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**ముస్తాబాద్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి**





ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినా కూడా ఆనాటి హైదరాబాద్ సంస్థానం నిజాం గుప్పిట్లో ఉంచుకొని తెలంగాణ ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు అన్నారునిజాం సంస్థానంలో ఉన్న ప్రైవేటు ఆర్మీ రజాకారులను వారి ఆగడాలను తెలంగాణ ప్రజలు సహించలేక ఎదురుతిరిగి ఎందరో అమరులైనారు వారందరికీ ఇవే మా నివాళులు అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు చూపుతో ఆలోచించి ఆర్మీని రంగంలోకి దింపి నిజాం నవాబుకు అల్టిమేట్ జారీ చేశారు అప్పుడు చేసేదేమీ లేక భారత ప్రభుత్వానికి లొంగిపోయిన సందర్భంలో తెలంగాణకు స్వాతంత్రం వచ్చింది అన్నారుఈ సందర్భంగా ఈ రోజును అమరులైన తెలంగాణ బిడ్డలను తలుచుకుంటూ ఏ హక్కుల కోసం అయితే తెలంగాణ సాధించుకున్నాము వాటిని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నెరవేర్చగలదు అని ప్రజలు నమ్మినారు అదే విధంగా ఈ ప్రజా పాలన ద్వారా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు, అమరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం శ్రమిస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా నాయకులు విద్యార్థి విభాగం నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవములు



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మున్సిపాలిటీలో స్థానిక వేణుగోపాలస్వామి ఆవరణలో పురస్కరించుకొని పట్టణ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవములు జయంతి వేడుకలు అత్యంత మహా వైభవముగా జరుపుకున్నారు. పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు, వీరనారాయణ చార్యులు విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు సంఘ నాయకులు చిలుమోజు వీరాచార్యులు విశ్వకర్మ పతాకావిష్కరణ చేసినారు ఆయన మాట్లాడుతు శ్లోకీ నభూమి నజలం చైవ నతేజో నచ వాయవఃనచబ్రహ్మ నచవిష్ణు నచ రుద్రాక్ష తారకఃసర్వశూన్య నిరాంబం స్వయంభూ వి జలము అగ్ని వాయువు ఆకాశము, బ్రహ్మ విష్ణు మహేశ్వర ఇంద్ర సూర్య నక్షత్రంబులు లేని వేళ విశ్వకర్మ స్వయంభు రూపమైయుండెను.భూమి నీరు అగ్ని గాలి బ్రహ్మ విష్ణు రుద్రుడు నక్షత్ర లేమియు లేనపుడు విశ్వకర్మ భగవానుడు తనంత తాను సంకల్ప ప్రభావంచేత నవతరించాడు. ఆ స్వయంభూ విశ్వకర్మ పరమేశ్వరునకే విశ్వాత్ముడు, విశ్వేశ్వరుజు, సహస్ర శిర్షుడు! నగుణ బ్రహ్మం, అంగుష్ట మాత్రుడు, జగద్రక్షకుడు బ్రహ్మ విష్ణు మహేశ్వరుడు మొదలైన అనంతనామనులు అనంతరూపములు కలిగినై. "ప్రజాపతి విశ్వకర్మ మనః "అని కృష్ణ యజుర్వేదమున విశ్వకర్మయే ప్రజాపతియైన బ్రహ్మయనియు చెప్పబడినది. సకల దేవాది దేవుడు విశ్వకర్మయే దేవతలకు, ఆయుధాలు, మయసభ, లంకాపురి, రామసేతు, ద్వారకా నగరాన్ని, సకల చరాచర సృష్టిని నిర్మించినది విశ్వకర్మనే అపురూపమైన కళాకాండాలు కళా సంపదను అందించినారు విశ్వకర్మ భగవానుని పంచముఖముల నుండి పంచ బ్రహ్మలు, పంచ ఋషులు, ఏర్పడినారు. వారి సంతతివారే మను,మయ,త్వష్ట,శిల్పి, విశ్వజ్ఞ, పంచ బ్రహ్మలు ఏర్పడినారు వీరు మూలపురుషులైన విశ్వబ్రాహ్మణులై పంచ వృత్తులు చేయుచున్నారు అని తెలిపినారు. ఈ కార్యక్రమములో , పూసాల ఆంజనేయులు, దాసోహం, వెంకటేశ్వర్లు, దాసోహం ఆంజనేయులు,జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం, శ్రీమంతుల సంపత్, వెల్ది గోపాల్, లక్ష్మీనారాయణ, కృష్ణమాచారి,చంద్ర సేన చారి, సత్యనారాయణ, వెంకటాచారి, రమేష్, సంతోష్, గోపి, వెంకట చారి,అనిల్, అబ్బోజి రాజనందం, రాములు, సుదర్శనం, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వైశ్యా భవన్ లో భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వాడా జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్లు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కాసగోని నిర్మల, మండల కన్వీనర్లు ఉషన అన్వేష్ యాదవ్, ఎల్లెంకి రాజుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ వారి సౌజన్యంతో మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది..ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి హాజరై రక్త దాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది, అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న భారత దేశాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన నాయకులు నరేంద్రమోదీ గారు అని, వారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 75యూనిట్ల రక్తం ఇవ్వడం సంతోషంగా ఉందని, గత 12 సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకి తీసుకుపోతున్నారని, తనకంటూ ఒక కుటుంబం లేకుండా దేశప్రజలే తన కుటుంబసభ్యులుగా నరేంద్రమోదీ గారు బావిస్తారని, ఆర్టికల్ 370 రద్దు కానీ, రామ మందిర నిర్మాణం, పుల్వామా ఉగ్రవాదులను మట్టుపెట్టడం కానీ, గ్రామాల్లో 90 శాతం రహదారులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు, భవిష్యత్తులో వారు మరెన్నో జన్మదినాలు జరుపుకుని దేశాన్ని మరింతో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు..ఈకార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, నాయకులు చింతల లింగా రెడ్డి,రఘుపతి రావు, చాతరాజు రమేష్,గుంటి కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కందునూరి కుమార్,గుడ్ల వెంకటేష్, సతీష్, పింగిలి సమ్మిరెడ్డి,ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్లా భాగ్యలక్ష్మి,చిట్టవేని సదయ్య,ఎగుర్ల రాజయ్య, నల్లవెల్లి శంకర్, పాసిడ్ల రాజు, వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్,ఆకుల లక్ష్మణ్,పాలం వేణు, మారం రమేష్, వలస సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు...

# సుల్తానాబాద్ బిజెపి నాయకులకు జిల్లా కమిటీలో చోటు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**





ఎట్టకేలకు జిల్లా బిజెపి కార్యవర్గంలో సీనియర్ నేతలకు చోటు దక్కింది. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి క్రియాశీలక నేతలు కడారి అశోక్ రావుకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సౌదరి మహేందర్ యాదవ్ కు జిల్లా ఉపాధ్యక్షునిగా, కామణి రాజేంద్రప్రసాద్ కు జిల్లా కోశాధికారిగా నియామకం చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నేతలు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కామణి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్, సర్పంచ్, ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కామని రాజేంద్రప్రసాదులకు జిల్లా కార్యవర్గంలో చోటు లభించడం పట్ల పలువురు బిజెపి పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు

# దేశ అభివృద్ధి కోసం18 గంటలు పని చేస్తున్న ప్రధాని

## మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్



**చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):**
దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పని చేస్తున్న నిఖార్సైన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ అని మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ లో నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 మంది నరేంద్ర మోడీ అభిమానులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొల గాని శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించి దేశానికి మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశం కోసం సర్వం అర్పిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిచిన మహోన్నత వ్యక్తి, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చినటువంటి భరతమాత ముద్దుబిడ్డ ప్రధాని మోడీయని కొనియాడారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసి ప్రపంచంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకునే వ్యక్తి భారత ప్రధాని మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్ల గట్టయ్య, తాజా మాజీ ఎంపిటిసి తోటకోటేష్, జడ్పిటిసి ఫుల్ టైం కన్వీనర్ సింగిరెడ్డి భుమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సారయ్య, జక్కుల శంకర్ ,దొంతి సారపు సంపత్ , పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, గుండె వెంకటేష్, యముళ్ళ రవి, మధుసూదన్ రెడ్డి, దయ్యాల శేఖర్, మొగిలి శంకర్, జక్కుల అంజయ్య, చీకట్ల శ్రీకాంత్, నార్ల ఆదిత్య , కుక్కల అంజయ్య, చాతర్ల శ్రీనివాస్, కొమ్ము రమేష్, యముండ్ల శేఖర్, రాకేష్ తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# టెస్టుల కోసం హాజరు ల్యాబ్ టెక్నీషియన్ లేక బేజారు

**రామగిరి, సెప్టెంబర్ 17 :**
రామగిరి మండలం బేగంపేట ప్రభుత్వ దవాఖానలో రోగులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో చేయాల్సిన లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, షుగర్ వంటి రక్తపరీక్షలకు పెద్ద ఎత్తున ప్రజలు ఉదయాన్నే దవాఖాన చేరుతున్నా, ల్యాబ్ టెక్నీషన్ మాత్రం 10 గంటల తర్వాతే హాజరవడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది. డయాబెటిస్ బాధితులు, వృద్ధులు, గర్భిణీలు పొట్ట ఖాళీగా ఉంచి గంటల తరబడి వేచి ఉండాల్సి రావడం దవాఖాన నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని స్థానికులు మండిపడు తున్నారు. ఉదయం 7 గంటల నుంచే ల్యాబ్ సేవలు ప్రారంభమైతే ప్రజలకు సౌకర్యంగా ఉండి, ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లే పరిస్థితి తప్పుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు రోగులకు సేవలందించడానికేనన్న మాటే కానీ, వాస్తవ పరిస్థితులకు ఇది




పూర్తి భిన్నంగా ఉందనీ, ఉదయం పరీక్షలు చేయించుకోవడానికి వచ్చే వారిని ఇబ్బందులకు గురి చేయడంపై మండల ప్రజల నుండి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఈ సమస్యపై జిల్లా వైద్య శాఖ తక్షణమే స్పందించి, ఉదయం వేళల్లోనే ల్యాబ్ టెక్నీషన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి)**
మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు."స్వస్త్ నారి- స్వశక్త్ పరివార్ అభియాన్", 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు.ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో " ఆరోగ్య మహిళ" కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల గురించి తెలిపే ఎన్సీపీ కార్డులను అందజేశారు. అనంతరం క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు వార్డులను సందర్శించారు. ఇక్కడ రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ ను పరిశీలించారు. సదరం సర్టిఫికెట్ల జారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గోగుల అటెండర్ ల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్ ను, క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడీబిగిఫ్ట్ పదవ తరగతి

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

### చికోడు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



**ప్రజా జ్యోతి 17 సెప్టెంబర్ ముస్తాబాద్ మండల్**
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా ముస్తాబాద్ మండలం చికోడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 16సైకిల్ లను మంగళవారం నాడు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి బిజెపి ముస్తాబాద్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి బాద నరేష్ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గున్నాల వెంకటస్వామి గౌడ్ , మెతుకు మల్లయ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారం సంతోష్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చిగురు వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

# రాళ్లపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

### త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 17:(ప్రజా జ్యోతి)**
త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో మొత్తం 57 ఇండ్ల నిర్మాణానికి మార్క్ ఔట్ చేశారు. బేస్మెంట్ లెవెల్ లో 10, గోడల దశలో 10, స్లాబ్ దశలో 20 ఉన్నాయని, 17 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తీసుకెళ్లారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ అభినందించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకొని రానున్న పండుగకు గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవానిమాత నవరాత్రి వేడుకలకు ఆహ్వానం



చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి): చొప్పదండిలో విజయదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడే భవానిమాత నవరాత్రి వేడుకలకు, శనివారం నిర్వహించే అమ్మవారి ఆగమనం కార్యక్రమానికి హాజరుకావాలని నిర్వాహకులు అధికారులను కోరారు. ఈ మేరకు చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజును నిర్వాహక కమిటీ సభ్యులు బుధవారం కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గుజ్జేటి సుకుమార్, ఉపాధ్యక్షుడు బసవేని మల్లేశం, గుజ్జేటి రాజేష్, పెద్ది శ్రీనివాస్, చిల్ల శ్రవణ్ కుమార్, చిల్ల మారుతి, స్వర్గం కళ్యాణ్, రాపెల్లి రంజిత్ కుమార్, నవీన్, శ్రీకాంత్ ,పెద్ది పోశాలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి:



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా,అలాగే కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో అడిషనల్ డిసిపి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు పోలీస్ సిబ్బందికి ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి భీం రావు,ఏసిపి శ్రీనివాస్ రావు,శ్రీనివాస్,జి ,వెంకటస్వామి,విజయ కుమార ్,వేణుగోపాల్ ,యాదగిరిస్వామి , కమీషనరేట్ ఇన్స్పెక్టర్లు,ఆర్ఐ లతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరిండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



చొప్పదండి, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి): ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కమిషనర్ నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గాంధీ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య, మెప్మా టి ఎం సి అనిత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



కరీంనగర్ బ్యూరో ,సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) తెలంగాణ విమోచన దినం సంద ర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని, జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రజలకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది అఖండ భారత్‌లో విలీనమైంది. ఆ మహోత్కృష్ట దినాన్నే ప్రజాపాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, చాకలి ఐలమ్మ, కాళోజీ, దాశరథి కృష్ణమాచార్య వంటి అనేక మంది మహనీయులను స్మరించుకోవాలి. తెలంగాణ ఉద్యమం అనేది స్వేచ్ఛ, అస్తిత్వం కోసం సాగిన దీర్ఘ పోరాట చరిత్ర" అని గుర్తు చేశారు.ఆయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి మిలియన్ మార్చ్ వరకు జరిగిన ఘట్టాలను ప్రస్తావించారు. 1969లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం, 2000లలో పునరుద్ధరించిన పోరాటం, విద్యార్థుల త్యాగాలు, సకల జనుల సమ్మె తదితర చారిత్రాత్మక సంఘటనల ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందని తెలిపారు. చివరికి జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.మహాలక్ష్మి పథకంమహిళలకు ఉచిత బస్సు రవాణా ద్వారా ఇప్పటివరకు 5.35 కోట్ల ప్రయాణాలు జరిగి 227 కోట్ల రూపాయల లబ్ధి అందిందన్నారు. గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే అందజేయడం ద్వారా 1.57 లక్షల మందికి లబ్ధి కలిగిందని, ప్రభుత్వం 19.59 కోట్ల సబ్సిడీ భరించిందని చెప్పారు.గృహజ్యోతి పథకంజిల్లాలో 1.58 లక్షల మంది వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేసి 6.94 కోట్లను ప్రభుత్వం భరించిందని తెలిపారు.

**ఇందిరమ్మ రైతు భరోసా**

1.90 లక్షల మంది రైతులకు 206.62 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

రుణమాఫీఃజి79,541 మంది రైతులకు ఇప్పటివరకు 622.06 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది.

**రైతు బీమా**

రైతు కుటుంబాలకు 25.50 కోట్ల రూపాయల బీమా సొమ్ము అందించారని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

12,483 వ్యవసాయ కూలీల కుటుంబాలకు 7.48 కోట్ల రూపాయలు జమ చేశారని చెప్పారు.

**ఆరోగ్యశ్రీ**

జనవరి 2025 నుండి 15,436 మందికి 44.23 కోట్ల విలువైన ఉచిత శస్త్రచికిత్సలు జరిగాయని తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లు**

11,575 మందికి ఇండ్లు మంజూరు చేసి, 5,844 ఇండ్ల నిర్మాణం ప్రారంభమైందని, ఇప్పటివరకు 45.91 కోట్లను విడుదల చేశారని వివరించారు.

**భూభారతిజి**

29,426 మంది రైతుల సమస్యలు పరిష్కారం దిశగా ఉన్నాయని, 233 మంది సర్వేయర్లకు శిక్షణ ఇచ్చారని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు**

2024–25లో 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 58,302 మంది రైతులకు 720.85 కోట్ల రూపాయలు జమ చేశారని వివరించారు.

**రేషన్ కార్డులు**

39,645 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 3.13 లక్షల కుటుంబాలకు నెలకు 5,913 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమ వసతిగృహాలు**

విద్యార్థుల కోసం సౌకర్యాలు పెంచి, అక్టోబర్ 2024 నుండి డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామన్నారు.

**ఉపాధి హామీ**

1.23 లక్షలజాబ్ కార్డులు జారీ చేసి, 15.40 లక్షల పని దినాలు కల్పిం చామన్నారు.

**చేయూత పింఛన్**

1.36 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు 32 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాలుమహిళలకు రుణాలు, బ్యాంక్ లింకేజీ సౌకర్యాలు కల్పించామని, 813 సంఘాల మహిళలకు 18.13 కోట్ల స్త్రీనిధి రుణాలు మంజూరు చేశామని చెప్పారు.జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్లమెంటు సభ్యులకు, ఎమ్మెల్యేలకి, ప్రజాప్రతినిధులకు, అధికారులు, పోలీసులు, ఉద్యోగులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థలకు, ముఖ్యంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం.



సుల్తానాబాద్, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి): ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల ఆరోగ్యంపై కుటుంబ సద్రుడత స్వశక్తి కరణ పై, మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఆత్మవిశ్వాసంతో ఉండాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం మండలంలోని ఐత్రాజ్పల్లి గ్రామంలో డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో మహిళలకు ఇట్టి పథకంపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్ రోజా, పి హెచ్ ఎన్ సౌందర్య తదితరులు హాజరై పలువురి మహిళలకు స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఇట్టి పథకాన్ని దేశవ్యాప్తంగా బుధవారం అధికారికంగా ప్రారంభించారని, మహిళలందరూ ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థులు కళల్లోనూ రాణించాలి

## జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి)**

విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలు, క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ కళా పోటీలను సంగీతం, నృత్యం, కథ, దృశ్య కళలు వంటి 12 కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలను బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా వివిధ కళలు, ఆటల్లోనూ రాణించాలని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు .అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో రాణించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు వేదికగా ఉంటాయని అన్నారు. మరో తరానికి ఇలాంటి ఆచార సాంప్రదాయాలను వివరించేందుకు మంచి అవకాశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, జ్యూరీ మెంబర్లు పాల్గొన్నారు. అనంతరం కళోత్సవంలో భాగంగా జిల్లా సైన్స్ మ్యూజియంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన కథలు చెప్పడం, దృశ్య కళల పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

# పెరియార్ రామస్వామి నాయకర్ ఆశయాలను కొనసాగిద్దాం

## భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్



**కోనరావుపేట:సెప్టెంబర్.17(ప్రజాజ్యోతి)**

భారతదేశ నాస్తిక విప్లవ నేత బహుజన రాజకీయ, సామాజిక,ద్రావిడ ఉద్యమ సూర్యుడు, సామాజిక విప్లవ కారుడు ఇవీ పెరియార్ రామస్వామి నాయకర్ 146 వ జయంతీనీ కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అసమానతలను నిచ్చెన మెట్ల కులవ్యవస్థను మరియు బ్రాహ్మణ సంస్కృతి కి వ్యతిరేకంగా ఉద్యమించి బడుగు బలహీన వర్గాల ను చైతన్యపరిచి కులం లేదు, మతం లేదు మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పిన మహనీయుడు పెరియార్ రామస్వామి నాయకర్ అని అన్నారు తను ఎదుర్కొన్న సంఘటాలనుండి దక్షిణ భారత ప్రజలను రక్షసులుగా చిత్రికరిస్తూ వారిని మనుషుల లెక్క చూడటం లేదని వారి ఆధిపత్యనికి వ్యతిరేఖంగా సమానత్వ స్థాపన కోసం ఆత్మ గౌరవా ఉద్యమాన్ని ఉధృతం చేసి ద్రావిడ ప్రజల్లో రాజకీయ చైతన్యం చేసి అధికారం కోసం ద్రావిడ కాజకం అనే పార్టీ నీ స్థాపించి అధికారాన్ని అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు.నేటి బహుజన యువత మేధావులు పెరియార్ రామస్వామి ఆశయాలకు అనూకులంగా కొనసాగుతూ సమజాములో మతము ముసుకులో ఉన్న ముడత్వాన్ని విడిచి పెట్టి ఆత్మగౌరవ పోరాటాలను స్పూర్తి గా తీసుకొని అగ్రవర్ణ కులాలు ఆధిపత్యంలో నలుగుతున్న బహుజన కులాలను ఆర్థిక ,సామాజిక అసమానతల నుండి విముక్తికి చేసి రాజ్యాధికారం అందుకునేలగా పోరాడాలని అన్నారు... తమిళ నాడు లో పెరియార్ రామస్వామి ఇచ్చిన రాజకీయా చైత్యన్యం తో ఆ రాష్ట్ర లో ఇప్పటి వరకు అగ్రకులలకు అవకాశం ఇవ్వకుండా బహుజన కులాల రాజ్యాన్ని ఎలుతున్నారని గుర్తు చేశారు రానున్న కాలములో ఐక్యంగా బహుజన కులాలు ఏకం అయ్యి రాజ్యాధికారం సాదిద్దం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి విజయ్ దొబ్బల స్వామియేలు జిన్నా అనిల్, ఉప్పుల గంగయ్య ఎర్రవేల్లి ప్రసాదు, సందీప్,దొబ్బల నరేష్ ,దండు ప్రభాకర్,మసం జనార్ధన్ దొబ్బల సంజీవ్, దేవయ్య, అలవాల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# పసుపుల బాలవెంకటి కుటుంబాన్ని పరామర్శించినా నాయకులు




**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 17 :(ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం బైక్ నుంచి కిందపడి మరణించిన పసుపుల బాల వెంకటి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ సల్లంగుల బాలకృష్ణ ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. వీరి వెంట వడ్డెర సంగం అధ్యక్షులు మంజలి శ్రీను, వెంకటేష్, అంజి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ వితరణ చేసిన బిజెపి నాయకురాలు



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 17)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బిజెపి పార్టీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దుంపెన స్రవంతి 80 మందికి బుక్స్ పెన్సిల్ ,ఆటవస్తులు క్యారం బోర్డును పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఎలగందుల దేవరాజ్ పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణ రావు

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్‌రావు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విలీనం చారిత్రక ఘట్టాన్ని స్మరించుకున్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ నిరంకుశ రాజ్యపాలన నుండి విముక్తి పొందిన రోజును స్మరించుకుంటూ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని నాయకులు గుర్తుచేశారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణ మాట్లాడుతూ,తెలంగాణ విమోచన కోసం రైతులు, విద్యార్థులు, కార్మికులు, సామాన్య ప్రజలు అహర్నిశలు పోరాడి ప్రజాస్వామ్యాన్ని సాధించారని వారు అన్నారు. అమర వీరుల త్యాగాలు మనందరికీ ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.స్వేచ్ఛను కాపాడుకోవడం, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం, సామాజిక న్యాయం సాధించడమే నిజమైన కృతజ్ఞత అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమానత్వం, సౌహార్దం, అభివృద్ధితో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కట్టుబడి ఉన్నామంటూ నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

# బొప్పాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో వినోద్



**ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి( సెప్టెంబర్ 17)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాధి,కారి వినోద్ ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులపై ఆరా తీసి పాఠశాలను కొత్త భవనంలోకి మార్చాలని మండల విద్యాధికారి ఆదేశించారు .విద్యార్థుల మధ్యాహ్న భోజనం వివరాలు అడిగి తెలుసుకుని భోజనాన్ని సూచి ,శుభ్రతతో వడ్డించాలని ,సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని వంట నిర్వాహకులకు ఉపాధ్యాయులక సూచించారు. గ్యాస్ స్టవ్ మీద వంట చేయాలని ఆదేశించారు .మండల విద్యాధికారి కృష్ణ హరి ,ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాహిదా, ఉపాధ్యాయులు తిరుపతి ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో పూర్ణచంద్రరావు రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు వెలుగు కార్యాలయంలో ఏపిఎం లవ కుమార్ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు గ్రామ సెక్రటరీలు బుధవారం రోజున జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య ఎంపీ ఓ మహమ్మద్ హరిప్ సూపరెంట్ శ్రీధర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ సెక్యూరిటీ పై అవగాహన

**కోనరావుపేట: సెప్టెంబర్.17(ప్రజాజ్యోతి)**



కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో సైబర్ సెక్యూరిటీ రోడ్డు ప్రమాదాలపై అవగాహన నిర్వహి ంచారు ఈ సందర్భంగా ఎస్ ఐ కే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వీటిని అతిక్రమిస్తే తమ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై వివరించారు ఇటీవలే బ్యాంకు అధికారుల మని ఆరోగ్య శ్రీ అధికారులమని తెలిపి పలువురు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు బ్యాంకు ఖాతా వివరాలు ఓటీపీలు ఎవరితో పంచుకోవద్దని సూచించారు అలాగే డయల్ 100 పోలీస్ అత్యవసర సర్వీస్ గురించి వివరించారు ప్రజలు విపత్కర సమయాల్లో డయల్ 100 వినియోగించుకోవాలని పోలీసు వ్యవస్థ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు గ్రామాలలో ఏవైనా శాంతిభద్రతలు సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఇందులో ఎవరి మధ్య వర్తిత్వం అవసరం లేదని సూచించారు.

### జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల,టౌన్, సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి :**



ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకవిష్కరణ చేసారు.జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జాతీయ జెండాను ఆవిష్కరించిన బిసి కమిషన్ చేర్మెన్ నిరంజన్

**జగిత్యాల, టౌన్, సెప్టెంబర్,17, (ప్రజాజ్యోతి)**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి ,అదనపు కలెక్టర్ బీఎస్ లత, రాజ గౌడ్ ,జిల్లా అధికారులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఈఎస్ఐ హాస్పిటల్, ఎయిర్ పోర్ట్

# వివరాలు అడిగితే ఎందుకు స్పందించరు

**ఎంపీ హోదాలో వివరాలు అడిగితే ఇంత నిర్లక్ష్యమా..**

**ఎంపీకే సమాధానం ఇవ్వకపోతే సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారు**


**ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పై ఆగ్రహం వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 17:** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ కుగా శ్రీహర్షపై ఫైర్ అయ్యారు.కలెక్టర్ వైఖరి పై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే నా దగ్గర లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్ లు చేసిన రిప్లై ఇవ్వకపోవడం పట్ల కలెక్టర్ కుల శ్రీహర్ష పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి లో స్వస్థి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు.మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు.దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని ఎంపీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ప్రశ్నించారు.రామగుండం ఎయిర్ పోర్ట్, ఈఎస్ఐ ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీ హోదా లోనే వివరాలు అడిగితే ఇవ్వలేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ప్రజల కొరకు ఎన్నికైన నేను ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాసేవ చేసేందుకే ఎంపీగా ఉన్నానని కలెక్టర్ పై మండిపడ్డారు.ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలనేది రిక్వెస్ట్ కాదని కలెక్టర్ గా మీ బాధ్యత అని గుర్తుకు చేశారు.ఎవరైనా ఎంపీ చెప్పిన పనులకు చేయొద్దని నిబంధనలు ఏమైనా పెట్టారా అని కలెక్టర్ ను ప్రశ్నించారు.దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఏమి సమాధానం ఇవ్వాలో నోటి నుండి మాట రాలేదు.వెంటనే అక్కడి నుండి వెనుతిరిగి వెళ్ళిపోయారు.

# తెలంగాణలో ప్రజాపాలన కాదు.. రాచరిక పాలన నడుస్తుంది

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి**

జాతీయ సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం బుధవారం రోజు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచరిక పోకడల నుండి ప్రజాస్వామ్య పాలన వైపు కదిలి సువిశాలమైన భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని,ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యసహసాలతో భారత సైన్యం సైన్యం చేతిలో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వతంత్రం వచ్చిందని అన్నారు. రాచరికపు నీడను అడ్డుపెట్టుకొని భూస్వాములు, పెత్తందారులు చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 1942 లో సాయుధ రైతాంగ పోరాటం మొదలైంది. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి రైతాంగ సాయుధ పోరాటం ఒక ఉదాహరణ.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అద్ద ఉద్యమాల గడ్డగా నిలిచింది కెసిఆర్ పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేకత పాలను అందిస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారు అని అన్నారు.తెలంగాణ లో ప్రజా పాలన కాదు రాజరిక పాలన నడుస్తుంది అని అన్నారు.నిజం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలను సాధించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్,తెలు రాజు పట్టణ ఉపాధ్యక్షుడు వొళ్ళం మల్లేశం మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ నాయకులు వెంకటేశ్వర్ రావు,సాగి సత్యం రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రత లోపించిన కొత్త బస్ స్టాండ్

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని క్రొత్త బస్టాండ్ లో చెత్త డబ్బా ఉన్న కానీ చెత్తని డబ్బాలో వేయకుండా డబ్బా ముందు వేసిన కానీ పట్టించుకోని బస్ స్టాండ్ అధికారులు చుట్టూ ప్రక్కల ప్రజలు , పండ్ల దుకాణదారులు వారి వారి చెత్తను బస్ స్టాండ్ ఆవరణలో వేసి వెళ్లుతున్నారు. దీనికి తోడు పందులు స్వైరవిహారం చేస్తున్నాయి పరిశుభ్రత లోపించి దూరంగంధం వేదజల్లుతున్న కానీ పట్టించుకోని అదికారులు అని ప్రయాణికులు వాపోతున్నారు.



# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు సేవా పక్వాడ్ కన్వీనర్ సుధవేణి మహేష్ లు మాట్లాడుతూ ఆగస్టు 15 1947 లో భారత దేశానికి స్వతంత్రం వచ్చినా గానీ మన తెలంగాణ నిజాం నిరంకుశ పాలనలో ఉందని, అప్పటి రాష్ట్రపతి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో ఆపరేషన్ పోలో ద్వారా సెప్టెంబర్ 17,న భారత దేశంలో నిజాం మెడలు వంచి విలీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వల్లభాయ్ పటేల్ ను తలుచుకుంటూ వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిరంకుశ నిజాం పీడ విరుగుడైన రోజు, రాక్షస రజాకర్ల పైశాచిక కృత్యాలకు చరమ గీతం పాడిన రోజు అని,రాక్షసుల పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన రోజు అని అన్నారు. సర్దార్ పటేల్ దృఢ సంకల్పంతో నేతృత్వంలో భారత మిలటరీ ధైర్య సాహసాలతో ఎందరో తెలంగాణ ప్రజల పోరాటాల ఫలంగా, మరెందరో తెలంగాణ వీరుల బలిదానాల ఫలితంగా, నిజాం నిరంకుశ కబంధహస్తాల నుండి తెలంగాణ విమోచన పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు 'సెప్టెంబర్ 17' ఈ సందర్భంగా స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జాతీయ పథకం ఎగురవేసి తెలంగాణ ప్రజలందరికీ "తెలంగాణ విమోచన దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా స్థానిక కోరుట్ల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, హనుమాన్ గుట్ట అభయాంజనేయ స్వామి ఆలయంలో, విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా మోదీ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని, వారి పేరు పైన అర్చన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవా పక్వడ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని కోరుట్ల పట్టణ పురపాలక సంఘం కార్మికుల కోసం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నప్రసాద కార్యక్రమం కోసం సహకారం అందించిన అల్లాడి దినేష్ ను బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, ఇట్యల నవీన్ కుమార్, చెట్లపెల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ, సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, జక్కుల జగదీశ్వర్, ఆర్ఎస్ శ్రీనివాస్ రావు, మాసం ప్రసాద్, చిరుమల్ల ధనుంజయ్, ఇందురి సత్యం, గిన్నెల శ్రీకాంత్, పట్టణ శాఖ ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, అక్కెనపెల్లి వేంకట రమణ, ఉప్పులూటి రాఘవులు, మైదం సత్యనారాయణ, కోశాధికారి నెమురి విజయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, మహిళా మోర్చా నాయకులరాలు చెట్టిపెల్లి మమత, ఓం ప్రకాష్,రాధారపు సత్యనారాయణ గుద్దేటి రాజేందర్, బీజేవైయం రాష్ట్ర నాయకులు సడిగే మహేష్, కలాల సాయిచందు, ఉరుమడ్ల చరణ్, దామా శ్రావణ్, గంద్ర వెంకటేష్, దమ్మ సంతోష్, మ్యకల గణేష్, రాగం శెట్టి సాయి, మామిడి మల్లేశం, చిట్యాల రాజేంద్ర కుమార్, అల్లే నర్సయ్య, ఆకుల ఆనంద్, మైనారిటీ మోర్చ అధ్యక్షులు అమ్ము, అక్మల్, బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మూడవ (చివరి) రోజు విశ్వకర్మ జయంతి సందర్భంగా శాస్త్రోక్తంగా విశ్వకర్మ గాయత్రి హవనం, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, ఉద్వాసన అనంతరం భగవానుడి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో మధ్యాహ్నం మూడు గంటలకు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పురావీధుల గుండా ఊరేగింపుగా శోభయాత్ర చేసి, అనంతరం నిమజ్జనం చేయడం జరిగిందని అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ కుల బాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారని, ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీరాముల ప్రశాంత్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు పబ్బోజి లక్ష్మీనారాయణ, మండలోజి రవి, సభ్యులు ఇందూరి సత్యం, తునికి భాస్కర్, బెజ్జారపు శ్రీనివాస్, శ్రీరాముల



శ్రీనివాస్, గిన్నెల విద్యాసాగర్, బెజ్జారప అశోక్, (బెజ్జారాపు శ్రీనివాస్ చింతలపేట) వెగ్యారపు వెంకటాద్రి, బెజ్జరపు జనార్ధన్, కాసారం శ్రీనివాస్ బెజ్జారపు రంజిత్ మండలి సురేష్ మూడపెల్లి శ్రీనివాస్, బెజ్జారపు నాగరాజు, యువజన సంఘ అధ్యక్షుడు దురిశెట్టి కరుణాకర్, సంఘ సభ్యులు, గోవిందమాంబ మహిళాలుసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుట్ల కోట బురుజులు, వాటి స్థలాలను అధికారులు పరిరక్షించాలి

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్

**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**
చారిత్రక ప్రాధాన్యం కలిగిన కోరుట్ల కోట బురుజులు, కోనేరు, వాటి స్టలాలను పరిరక్షించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ ప్రభుత్వ అధికారులను కోరారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని కోట బురుజుల వద్ద అలీ నవాబ్ మాట్లాడుతూ చాళుక్యుల కాలం నాటి పురాతన కట్టడాలైన కోట బురుజులు అన్యాక్రాంతం అవుతూ, కబ్జా దారుల చేతిలో బందీగా మారయని, వాటిని జిల్లా కలెక్టర్, సంబందిత అధికారులు రక్షించాలని కోరారు. దాదాపు లక్ష జనాభా కలిగిన కోరుట్లలో కూరగాయల మార్కెట్ రోడ్లపై నడుస్తోందని వాహనా దారులకు ప్రజలకు ఇబ్బందిగా




మారిందని, బురుజులను అనుకొని వున్న గ్రామకంఠ స్థలంలో మార్కెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా రాజకీయ పార్టీల నాయకులు కోట బురుజులు వాటి స్థలాలో అహ్లాదకరమైన పార్క్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కోట బురుజుల రక్షణకై ఉద్యమిస్తున్న వామపక్ష ప్రజాసంఘాల నాయకులతో కలిసి పని చేస్తామన్నారు. బురుజుల స్థలాల్లో ఎలాంటి రిజిస్ట్రేషన్లు కాకుండా అధికారులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే అధికార పార్టీ ఇంచార్జీ, రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు సహకరించాలని అలీ నవాబ్ విజ్ఞప్తి చేశారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలో 2025 సెప్టెంబర్ 18 గురువారం రోజున ఉదయం 8:30 నుండి10:30 వరకు జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిదిలోని డివిజన్ ఆఫీస్ మరియు సర్కిల్ ఆఫీసు జయశంకర్ విగ్రహం లైన్ ,సాయి బార్ అండ్ రెస్టారెంట్, రిజిస్ట్రేషన్ ఆఫీసు ఏరియాలో 11 కేవి డివిజన్ ఆఫీస్ ఫీడర్ కొత్త లైన్ మరమ్మత్తుల రీత్యా విద్యుత్ సరఫరానిలిపివేయబడును కావున వినియోగదారులు సహకరించగలరు అని కె. గంగారం డివిజనల్ ఇంజినీర్ విద్యుత్ శాఖ జగిత్యాల వారు తెలిపారు.

# జగిత్యాల పట్టణంలో తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

**జగిత్యాల, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం లోని అయ్యప్ప దేవాలయం ఆనుకొని ఉన్న హరిహరన్ కాలనీ లో వరుసగా తాళాలు వేసి ఉన్న 3 ఇళ్లలో చోరీ, మొత్తం 12 గ్రా. బంగారం చోరీకి గురైనట్లు తెలిపిన భాదితులు. కాలనీ లో పని చేయని సీసీ కెమెరాలు.చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించిన టౌన్ సీఐ కరుణాకర్ ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తాము ఇంట్లో లేని సమయంలో తమ ఇంట్లో ఉన్న బంగారం, విలువైన వస్తువులు, బంధువుల ఇండ్లలో కానీ, బ్యాంక్ లాకర్లలలో భద్రపరచుకోవాలని సూచించారు. వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎప్పటికపుడు మెంటెనేన్స్ చేయాలని, సీసీ కెమెరాలు ఉండడంతో ఇటువంటి దొంగతనాలలో దొంగలను పట్టుకోవడం సులభం అవుతుందని తెలిపారు.

# శ్రీ చైతన్య టెక్నో కర్క్యులంలో మోటివేషనల్ తరగతులు



**జగిత్యాల, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి**
జగిత్యాలలోని శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ సచిన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషనల్ స్పీకర్ (మంచి సూక్తులు) చేత చదువుకో వడం వలన కలిగే ప్రయోజనాలను బోధింపజేశారు. ఈ కార్యక్రమముల వలన విద్యార్థులు చదువులో ముందంజలో ఉండడమే కాకుండా వారిలో సృజనాత్మకత పెంపొందింపజేసే విధంగా మా పాఠశాల ప్రయత్నిస్తుందని ప్రిన్సిపాల్ సచ్చిన్అన్నారు. అంతేకాకుండా సద్బుద్ధి సత్ప్రవర్తన మరియు మంచి చెడులపై అవగాహన కలిగి వారు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మేము అహర్నిశలు కృషి చేస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. జి.ఎం . రాజు, కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

# మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం

**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**



ప్రధాని నరేంద్ర మోదీ 75,వ జన్మదినం సందర్భంగా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో బిజెపి కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో గుమ్లాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు తునికి ప్రశాంత్ పాల్గొని, స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మండల బిజెపి నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న బిజెపి నేతలను బిజెపి మండల అధ్యక్షులు పంచరి విజయ్ అభినందించారు.

# పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేద్దాం

## జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్



**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**
పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రణాళికాయుతంగా వెళ్తున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు పునరంకితమై పని చేద్దామని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని సినారే కళాభవన్ లో బుధవారం పోషణ్ భీ.. పడాయి భీ.. పై కథలాపూర్, కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి చెందిన అంగన్ వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ నిర్వహించారు. మూడవ రోజైన బుధవారం ముగింపులో కార్యక్రమంలో ముఖ్య అతిగా పాల్గొన్న ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ మాట్లాడుతూ పోషకాహార లోపం లేని భారతదేశం నిర్మాణమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ భారత ప్రధాని నరేంద్ర మోడీ 2018 లో ప్రారంభించారని, పోషకాహారం, పిల్లల అభివృద్ధి ఫలితాలలో మెరుగుదలను వేగవంతం చేయడం ఈ పథకాన్ని లక్ష్యం అని తెలిపారు. అంగన్‌వాడీ పోషణ్ 2.0గా మార్చారని, 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశలో ఉన్న బాలికలకు పోషకాహారాన్ని అందిస్తుందన్నారు. పిల్లలు, తల్లుల పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తాయని, ప్రీ-స్కూల్, విద్య, పోషకాహార లోపం లేని ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి పునరంకితమై పని చేయాలని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సీడీపీఓ కాసుపాక మణెమ్మ, సూపర్ వైజర్లు అలవాల భారతి, టీ.శోభారాణి, కథలాపూర్, కోరుట్ల పట్టణ, మండలాల చెందిన అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ స్వరాష్ట్రం కాకా కల : పెద్దపల్లి ఎంపీ వంశీ

**రామగిరి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ స్వరాష్ట్రం సాకారమవ్వలని కాకా వెంకటస్వామి ఎంతో కృషి చేశారని పెద్దపల్లి ఎంపీ గడ్డం. వంశీకృష్ణ తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా మంథనిలోనీ కాకా వెంకటస్వామి విగ్రహానికి బుధవారం పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ స్వరాష్ట్రం సాకారమావ్వ డానికి కాకా వెంకటస్వామి చేసిన కృషిని ఈ సందర్భంగా ఎంపీ వంశీ గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను పార్లమెంటులో తన గళం ద్వారా అప్పటి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, దేశవ్యాప్త



రాజకీయ పార్టీలను ఒక తాటికి చచ్చేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు, ప్రత్యేకంగా తెలంగాణ విమోచన దినం సందర్భంగా గుర్తు చేసుకోవడం గొప్పగా ఉందన్నారు. ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి విగ్రహ ప్రాంగణం జై కాక.. జయహో కాకా వెంకటస్వామి అమర్ రహే అన్న నినాదాలతో మార్మోగింది. అనంతరం పెద్దపల్లి ఎంపీ వంశీ ప్రయాగ్రాజ్ మహా కుంభమేళ నుండి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన మంథని పట్టణానికి చెందిన మిర్యాల సాగర్ నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని ధైర్యం చెప్పారు.

### మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు

# స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ అమలు

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 17:**
మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకు.స్వస్త్ నారీ , సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం స్వస్త్ నారీ , సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ఇల్లు బాగుండాలంటే మన ఇంటిలోనే మహిళలు వారి ఆరోగ్యం బాగుండాలని అన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా కేంద్ర ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకుంటూ వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య క్యాంపులో హెల్త్ చెక్ అప్ చేసుకొవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన మహిళలకు సంబంధిత చికిత్సను కూడా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతినెల దాదాపు 200 పైగా ప్రసవాలు విజయవంతంగా జరుగుతున్నా యని, ఈ సేవలో కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, అంబులెన్స్ సేవలు అందించేందుకు అవసరమైన సొమ్ము ఎంపీ నిధుల నుంచి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని అన్నారు.



మన కుటుంబంలో ఉన్న మహిళ ఆరోగ్యంగా ఉంటే, కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది అనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 15 రోజులు మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల పట్ల ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు, పి.హెచ్.సి లలో స్పెషాలిటీ డాక్టర్లను ఏర్పాటు చేసి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు.హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డెర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకొంటున్నామని అన్నారు. మహిళలు తమకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న కూడా సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఛాంపియన్‌షిప్‌కు

# ఎంపికైన కెపిఎస్ విద్యార్థిని

**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలోని కేపీఎస్ (కోరుట్ల పబ్లిక్ స్కూల్) పాఠశాల విద్యార్థిని ఎన్.తేజస్వి (9,వ తరగతి) 25,వ గర్ల్స్ సబ్ జూనియర్ అట్యా పాట్యా జాతీయ ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపికైన సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ ఈ పోటీలు సెప్టెంబర్ 19 నుండి 21 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని బుల్దానా జిల్లాలో నిర్వహించబడనున్నాయని తెలిపారు. ఈ విజయం తమ పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు. బుధవారం తెలంగాణ జాతీయ జట్టుతో పోటీలలో పాల్గొనడానికి మహారాష్ట్రకు వెళ్తున్న తేజస్వినికి కేపీఎస్ పాఠశాల కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కెపిఎస్ పిటి టీచర్స్ హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, రాబోయే పోటీలలో తెలంగాణ జట్టు విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా పీఎం నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**



కొడిమ్యాల మండలం సంద్రాలపల్లి గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం బీజేపీ మండల శాఖ ఆధ్య ర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి బీజేపీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి రాములు,చల్ల శ్రీనివాస్ రెడ్డి, మహేందర్,సాయిబాబా,రవీందర్ రెడ్డి,హరీష్, రమేష్, రాంగోపాల్,గుంటుకు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం

**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**



జగిత్యాల జిల్లా అటవీ శాఖ, జిల్లా యువజన క్రీడావిభాగం, ఎన్ ఎస్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల ఆధ్వర్యంలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని "ఏక్ పేడ్ మాకే నామ్" అనే పేరుతో ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటే భాధ్యతను తీసుకోవాలని, రాబోయే రాబోయే తరాల్ని ప్రకృతి వైపరిత్యాల నుండి రక్షించేవి చెట్లేనని అన్నారు. కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేది చెట్లేనని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచే భాధ్యత ప్రతి విద్యార్థి విధిగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్వోలు సురేష్ రావ్ (కోరుట్ల), అరుణ్ కుమార్ (మెట్ పల్లి), చైతన్య శ్రీ (ఎఫ్ఆర్వో), ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజకుమార్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలలో చిన్నారి నృత్యం

**కోరుట్ల సెప్టెంబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి**



తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయ కళాదర్బార్ రాయలసీమ రంగస్థలి తిరుపతి వారు 35,వ వార్షిక స్వర్ణోత్సవ నృత్య కళోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ నృత్య పోటీల్లో కోరుట్ల పట్టణానికి చెందిన చిన్నారి చెట్ పల్లి శాన్విక పాల్గొని ప్రతిభ చాటింది. తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహంతో ఆరేళ్ల వయసులోనే తిరుమల లాంటి మహా పుణ్యక్షేత్రంలో అతిరథమహారథుల సమక్షంలో ఆకట్టుకునే నృత్య ప్రదర్శన చేసిన చిన్నారి శాన్విక పలువురి ప్రశంసలు అందుకుంది.

# రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు

**చిగురుమామిడి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఓగులాపూర్ గ్రామం నుండి కోహెడ రోడ్ కోతి బొమ్మ వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగిచారు.చెట్ల కొమ్మలు రోడ్డుపైకి,బస్సు గ్రామంలోకి రావడం లేదని, పలు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే స్పందించిన కాంగ్రెస్ నాయకులు స్థానిక యువకులతో కలిసి చెట్ల కొమ్మలను తొలగించారు. దీంతో గ్రామస్తులు, ప్రయాణికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏంద్రా



అనిల్,బద్దం నారాయణ రెడ్డి,కవ్వంపెల్లి రామ్,జెల్ల హరీష్,కవ్వంపెల్లి నవీన్,బోయిని రంజిత్,తాటిపెల్లి ప్రకాష్, కవ్వంపెల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావంతో అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

**యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ -17:**
బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు డి.వేణు,జె.అరుణశ్రీ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతతో, భక్తిశ్రద్ధలతో, అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు ఉన్నారని మన భవిష్యత్తు తరాలు తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు. విశ్వకర్మ సంఘ నేతలు మాట్లాడుతూ, అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా అధికారిక సెలవు ప్రకటించాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు,పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 17:**
ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ గారు ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చొరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు



# జగిత్యాల జిల్లా నూతన లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**జగిత్యాల, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి.**



జగిత్యాల జిల్లా నూతన లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి జగిత్యాల జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏనుగంటి సామ్రాట్ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి బొమ్మల శంకర్, సహాయ ప్రధాన కార్యదర్శి అంజాద్ ఖాన్, కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఫరూక్, షైక్ వాజీద్, కొండా శ్రీనివాస్, మొహమ్మద్ ఫిర్దోస్, మొహమ్మద్ రఫీక్, మోహన్ లు ఎన్నికయ్యారు.

# విద్యార్థులకు పండ్లు పంపిణీ

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17**




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిరువేరి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్వీట్లు పంపిణీ చేశారు పాఠశాల విద్యార్థులకు పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఉప్పు ల కుమార్ మండల ప్రధాన కార్యదర్శి గరిడే కిషన్ సేవా పక్వాడ మండల కన్వీనర్ దాసరి కృష్ణ మండల కో కన్వీనర్ సంపంగి తిరుపతి నాయకులు తిప్పని నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గూడెం జనార్దన్ రెడ్డిని విశ్వకర్ములు శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం జిల్లా జయంతి సెక్రటరీ నాగుల కుమారస్వామి మండల అధ్యక్షుడు ము లుకోజ్ వెంకటేశ్వర్లు శంకరా మూర్తి ము లుకోజు సదానందం కృష్ణ నాకు రా శ్రీనివాస్ వేణు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు కోలలు అందజేత

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలే శివప్రసాద్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గల మహిళలకు దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాల శివప్రసాద్ కోలాట కోలాలను బుధవారం రోజున అందజేశారు కో లలు అందజేసిన శివప్రసాద్ను మహిళలు గ్రామస్తులు అభినందించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి అశోక్ గౌడ్ ముసుకు మధుకర్ గుడ్ల శ్రీనివాస్ అనుముల రాజిరెడ్డి బక్కల రామన్న చీర ఓదెలు కూస సతీష్ తదితరులు పాల్గొన్నారు



# సామాజిక విప్లవకారుడు పెరియార్

## తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న

**ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 17:** శూద్ర సమాజమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు గౌరవం లేకుండా కులం,మతం పేరుతో ఏళ్ల నుండి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన పెరియర్ ఈవీ రామస్వామి నాయకర్ ఒక సామాజిక విప్లవకారుడు అని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న అన్నారు. ఈ మేరకు బుధవారం పెరియార్ ఇవి రామస్వామి నాయకర్ 146వ జయంతిని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ఆధ్వర్యంలో స్థానిక రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముడిమడుగుల మల్లన్న హాజరై పెరియర్ ఇవి రామస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి ఆత్మగౌరవం లేకుండా అవమానపరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటాగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియర్ రామస్వామి నాయకర్ అని కొనియాడారు. పేదలకు అధికారం, ఆత్మగౌరవం



దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియర్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శమన్నారు. బహుజన సమాజం పెరియర్ రామస్వామి నాయకర్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు జిమ్మిడి అశోక్, గూడూరి లవన్ కుమార్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ పూలమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భారత మాజీ హోంమంత్రి, దేశ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేశారు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతీక కెప్టెన్ రఘునందన్ రావు విగ్రహానికి కూడా పూలమాల వేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ కఠిన సంకల్పం వల్ల నిజాం పాలన అంతమై తెలంగాణ స్వేచ్ఛను పొందింది. ఈ రోజు ప్రతి భారతీయుడికి గర్వకారణం. తెలంగాణలోని ప్రజలు ఆ సమయానికీ అనేక కష్టాలు, అణచివేతలు ఎదుర్కొన్నారని. కానీ పటేల్ గారు చూపిన ధైర్యసాహసాలు, దూరదృష్టి వల్లే తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులను పీల్చగలిగారు ఈ విమోచన దినాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవడం ద్వారా మనం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలిఅని అన్నారు యువతలో దేశభక్తి భావనను నింపి, పటేల్ గారి స్ఫూర్తితో ఏకతా, సత్యం, ధర్మం కోసం కృషి చేయాలి."భారతదేశం ఒకే తాటిపై నిలబడడానికి పటేల్ పాత్ర అపారమైనది. ఆయన ఐరన్ విల్ లేకపోతే, మన దేశం చిన్న చిన్న రజవాడలుగా విడిపోయి ఉండేది. ఈ రోజు మనం ఒకే జెండా కింద, ఒకే రాజ్యాంగంతో జీవించడం పటేల్ కృషికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో భాజపా కార్యకర్తలు, బూత్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, గూడూరు భాస్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దేవరాజు, నరసయ్య, శేఖర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ శ్రమతోనే మంచి ఫలితాలు సాధ్యం : జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, సెప్టెంబర్ -17:** విసుగు చెందకుండా నిరంతరాయంగా ఫోకస్ చేస్తూ శ్రమిస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులకు సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మొదలగు పోస్టులకు ఎంపిక అయ్యే విధంగా వారికి రాత పరీక్షల్లో శిక్షణ ఇచ్చేందుకు 220 మంది ఎస్సై, పిసి, ఎఫ్.బి.ఓ, 80మంది అగ్నివీర్ మొత్తం 300మంది కరీంనగర్ లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు .అభ్యర్థులకు అందిస్తున్న శిక్షణ నాణ్యత,వారికి అందుతున్న వసతుల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అభ్యర్థులందరూ కష్టపడి రాబోయే వ్రాత పరీక్ష నోటిఫికేషన్ కి సిద్ధంగా ఉండి ఉత్తీర్ణత అయ్యే విధంగా శిక్షణ పొందాలని సూచించారు. అగ్నివీర్ ద్వారా భారత ఆర్మీలో ఉద్యోగాల కోసం వ్రాత పరీక్షల్లో ఉత్తీర్ణులై ఫిజికల్ ఎంట్రన్స్ కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు కూడా కష్టపడి శిక్షణ తీసుకొని అగ్ని వీర్ లో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా నిరుద్యోగ అభ్యర్థులకు శిక్షణ అందించాలని నిధులు ఖర్చు చేసి కరీంనగర్లో నాణ్యమైన శిక్షణ అందిస్తు న్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అన్నారు. మన జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రెగ్యులర్ గా ఫోకస్ చేసి పరీక్షలకు సిద్ధం కావడం వల్ల మంచి ఫలితాలు సాధిస్తామని, శిక్షణలో నేర్చుకున్న క్రమశిక్షణ జీవితాంతం అభ్య ర్థులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, శిక్షణ అధ్యాపకులు పాల్గొన్నారు.



## పోతుల మల్లయ్యకు నివాళులు అర్పించిన ఎంపీ వంశీ

**రామగిరి, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :**



పెద్దపల్లి జిల్లా కమాన్పూర్‌లో పోతుల మల్లయ్య సంవత్సరికం కార్యక్రమం సోమవారం నిర్వహించగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొని మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పోతుల మల్లయ్య సామాజిక న్యాయం కోసం, ప్రజల హక్కుల కోసం ఎల్లప్పుడూ పోరాడారనీ, ఆయన పోరాటాలు, ప్రజాసేవలు ఎప్పటికీ మరువలేని ఇలాంటి మహనీయుల జీవితం కొత్త తరానికి దిశానిర్దేశం చేస్తుందనీ పేర్కొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి:**



బొమ్మకల్ కి చెందిన గాలి పృధ్వి రాజ్ (40) అనే వ్యక్తి బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఎల్లయ్య,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మకల్ కి చెందిన గాలి పృధ్వి రాజ్ (40)కు తన భార్యతో విడాకులు జరిగాయి,అదే విషయంలో మానసికంగా క్రుంగి పోయి జీవితం పై విరక్తితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**కోనరావుపేట: సెప్టెంబర్.17(ప్రజా జ్యోతి)** తెలంగాణ భవన్లో కోనారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పి చైర్మన్ అరుణ రాఘవరెడ్డి మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య కోనరావుపేట మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య అగ్రహారం టెంపుల్ మాజీ ధర్మకర్త సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రధాని జన్మదినోత్సవ వేడుకలు

**గంభరాపేట సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో భాగప జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం భారత ప్రధానమంత్రి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో కేక్ కట్ చేసే సంబరాలు నిర్వహించారు దేశం కోసం ధర్మ కోసం ధర్మం కోసం ప్రధాన మోడీ కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార దేవసరి కృష్ణ ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షుడు ఏలేందర్ కోశాధికారి నాగరాజుగౌడ్ నాయకులు పత్తి స్వామి గంట అశోక్ రాజేందర్ రెడ్డి సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ కిషన్ రావు శ్రీనివాస్,నర్సింలు,శ్రీనివాసాచారి దేవరాజ్ పుల్యా నాయక్ చంద్రం దేవేందర్ నాయక్ శ్రీనివాస్ రాజ్ రెడ్డి బాలయ్య దేవేందర్ యాదవ్ రమేష్ రాజు శ్రీనివాస్ స్వామి నవీన్ రాజేష్ అనిల్ నాయకులు పాల్గొన్నారు



# మాజీ ఎమ్మెల్యే ఇంటి పై దాడి అమానుషం

## మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోతుపెద్ది.కిషన్‌రెడ్డి



**ముత్తారం, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి) :** మాజీ ఎమ్మెల్యే ఇంటి పై దాడి అమానుషమని ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా బుధవారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మంగళవారం మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఇంటిపై గుండాలను పంపించడం శ్రీధర్‌బాబు నైజాన్ని మరోసారి రుజువు చేసిందన్నారు.మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో గత 45 ఏళ్లుగా దుద్దిళ్ళ కుటుంబం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అమూల్యమైన ఓట్లను సొంతం చేసుకుని ఎన్నో పదవులు అనుభవించినప్పటికీ, అభివృద్ధి మాత్రం ఆవగింజంతా కూడా చేయలేదని మండిపడ్డారు. రాజకీయంగా విభేదించిన వారిపై ఇలాంటి రౌడీ విధానాలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చ అని, ఈ ఘటనలో పాల్గొన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని రామగుండం సీపీని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు జక్కుల ముత్తయ్య చంద్రమౌళి మాజీ సర్పంచ్ లు నూనె కుమార్, ఇల్లందుల అశోక్ గౌడ్, దుబాసి శ్రీనివాస్, నాయకులు నాంసాని సమ్మయ్య, ఆల్బోజు రవీందర్, నరేడ్ల రమేష్, చల్ల సమ్మయ్య, తిత్తుల శ్రీనివాస్, వడ్నాల రాజు, ఎర్రం సదానందం, ఎర్రబెటల్ల పాపారావు, పూదరి మహేందర్, దాసరి రవీందర్, అనంతుల రవీందర్, దాసరి దామోదర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**కోనరావుపేట: సెప్టెంబర్.17(ప్రజాజ్యోతి** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు ఎన్నో ఏళ్లుగా 17 సెప్టెంబర్ నిర్వహించాలని అని పోరాట ఫలితమే ఈ రోజు జెండా ఆవిష్కరణ జరిగిందని అన్నారు వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో అని నిజం నిర్కుష పాలనకు వ్యతిరేకంగా పోరాట ఫలితమే ఈనాటి విమోచన దినోత్సవం అని నిజం సర్కారును ఎదురించి కొట్లాడి తెచ్చుకున్న ఫలితమే ఈనాటి తెలంగాణ భారత దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 నా వచ్చిన మన తెలంగాణ కు మాత్రం ఆనాడు స్వాతంత్ర్యం రాలేదని ఎన్నో పోరాటాలు చేసి నిజం సర్కారును మెడలు వంచి తెచ్చుకున్న తెలంగాణ. విశ్వకర్మ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు ఆలాగే ఈ రోజు భరతమాత ముద్దుబిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు కొనరావుపేట మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించరూ అనంతరం స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు అలాగే దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా వేములవాడలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని రక్త దానం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, బీజేపీ ఉప అధ్యక్షులు చింతల. పరశురాములు ఎడ్ల సుధాకర్ మధు ,జింక వెంకటి,మోతుకు మోహన్, కదర్ల వికాస్ పొన్నం మహేష్, బోయిన నరసయ్య, దుర్ల శంకర్, దుర్గం తిరుపతి, ముష్కెం శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# సుల్తానాబాద్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్17(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ కార్యాలయంలో సిఐ సుబ్బారెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శనం రావు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు కార్యక్రమాలలో ఎస్సైలు, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్, ఏఎస్ఐ హనుమంతరావు, కొమురయ్య, మార్కెట్ కార్యదర్శి నారా మనోహర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, మార్కెట్ డైరెక్టర్లు కందునూరి పోచన్న, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మల్లయ్య, నన్ను, జూపాక కుమారస్వామి, సలీం, తహసిల్ సిబ్బంది సురేందర్, వినయ్, ఆర్ ఐలు వినోద్, సమ్మయ్య, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల గ్రామంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు విశ్వకర్మ పథకాన్ని ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో బసవత్తుల లక్ష్మణ చారి బసవత్తుల జ్ఞానేంద్ర చారి పల్లెర్ల నారాయణ చారి కొత్తూరి చందర్ చారి కొత్తూరి కోటేశ్వర్ చారి కొత్తూరి ప్రశాంత్ చారి కొత్తూరి అరవింద్ చారి పల్లెర్ల మారుతి చారి కాగితాల రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన వేడుకలు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 17: (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు,అనంతరం జాతీయ జెండాను ఎగురవేసిన తహసిల్దార్ జయంత్ కుమార్,వీరి వెంట ఆర్ ఐ దినేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం


**కోనరావుపేట: సెప్టెంబర్.17(ప్రజా జ్యోతి)**



కొనరావుపేట మండలం నిజామాబాద్ మార్కెట్ కమిటీ లో ఈ రోజు ప్రజ పాలన దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాల్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు ముత్యాల శ్రీనివాసరెడ్డి,సాసల మల్లేశం,గొట్టిపర్తి లత రామచంద్రం,ఇస్లావత్ వాల్యానాయక్,అజీమ్ పాషా,ఉప్పల రాజు,బాశెట్టి నాగరాజు, మరియు ఆఫీస్ సిబ్బంది షెఫీ,రమేష్ రజిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేతిరాతపై మెలుకువలు

**మంథని, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):**



విద్యార్థులు చేతివార్త నైపుణ్యం కల్పించేందుకు బుధవారం మంథని బాలికల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు, చేతి వ్రాత నిపుణులు దిడ్డి సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను నిర్వహించారు, విద్యార్థులు తమ చేతివ్రతను ఏ విధంగా అందంగా వ్రాయాలో నిపుణులు సతీష్ వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ విద్యార్థుల తలరాతను మార్చేది చేతివ్రాత అని విద్యార్థులు అందరూ తమ చేతివ్రాతను అందంగా మార్చుకుని పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు రవీందర్, శేషాద్రి, ఉమామహేష్, ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, మధుసూదన్, పోచయ్య పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చూపిస్తాం..**

**బిజెపి బీఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం..**


**కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు అత్యధికంగా ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను గెలిచి బహుమతిగా అందిస్తాం**

**కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారు..**

**పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు**

**పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల..**

**శాలువాతో ఘన సన్మానం**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పేర్కొన్నారు. పీసీసీ చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ ను వెలిచాల రాజేందర్రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో రాజేందర్ రావు పలు అంశాలపై మాట్లాడారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులను.. శ్రేణులను.. కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నామని రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారనీ అండగా నిలుస్తున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను అత్యధికంగా గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహుమతిగా అందిస్తామని రాజేందర్ రావ్ తెలిపారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడుస్తామనీ, ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. తమరి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు మరింత బలపడుతున్నదనీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మంచి సానుకూల వాతావరణ ఏర్పడిందని మహేష్ కుమార్ గౌడ్ తో రాజేందర్రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జోడెద్దుల పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా ప్రత్యేక కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటీవల కరీంనగర్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయని పిసిసి అధ్యక్షుల దృష్టికి రాజేందర్ రావు తీసుకొచ్చారు. కరీంనగర్లో తొమ్మిది రోజులపాటు ఒక ఆధ్యాత్మిక పండుగలాగా వినాయక నవరాత్రి ఉత్సవాలు సాగాయని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ లో పెద్ద ఎత్తున వినాయక మండపాలను సందర్శించానని వివరించారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆనందం వ్యక్తం చేశారు. నిత్యం కరీంనగర్లో ప్రజలు పార్టీ శ్రేణులతో మమేకం అవుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్నానని రాజేందర్ రావు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక ప్రణాళిక బద్ధంగా పార్టీ విజయం సాధించేలా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రాజేందర్ రావు చెప్పిన అంశాలను విన్న మహేష్ కుమార్ గౌడ్ పార్టీ పటిష్టతకు ఇలాగే పని చేయాలని సూచించారు. మంచి పనితీరు కనబరుస్తున్నారనీ, ఇదే ఒరవడితో పార్టీని విజయతీరాలకు చేర్చాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధించేలా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ చూపాలని రాజేందర్రావుకు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు.

**గాంధీభవన్లో జరిగిన వేడుకలకు వెలిచాల రాజేందర్ రావు హాజరు..**
హైదరాబాద్ గాంధీభవన్ లో బుధవారం జరిగిన హైదరాబాద్ విలీన దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతలతో కలిసి రాజేందర్రావు జాతీయ జెండాకు వందనం చేశారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు రాజేందర్ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

**ఐబి గెస్ట్ హౌస్ లో గదుల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)**
సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఐ బి గెస్ట్ హౌస్ గదుల నిర్మాణం పనులు అలాగే పూసాల రోడ్డులో సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని అన్నారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు,శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సాయిరి మహేందర్,పట్టణ అధ్యక్షులు అబ్బాయి గౌడ్,మండల అధ్యక్షులు చిలుక సతీష్, దన్నయక దామోదర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం

**జాతీయ జెండా ఎగురవేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి.**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం దగ్గర ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే, సంతాజీ జాతీయ జెండా ఎగురవేశారు. ఆయన తోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి అశోక్, మార్కెట్ సిబ్బంది శ్రీనివాస్, జయపాల్, శ్రీపతి రాజు సుకినే రాము, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ బొల్లెపోగు, రమేష్ బాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్, గోలి రాజేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్, హింగే, శ్రీకాంత్, సుకినే శివాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## హసన్పర్తిలో భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం



**హసన్పర్తి, సెప్టెంబర్-17(ప్రజాజ్యోతి):**హసన్పర్తి మండల భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హసన్పర్తి మెయిన్ సెంటర్లో మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మారుపెల్లి రామ చంద్రరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన చారిత్రాత్మక రోజు. ఈ రోజు తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన పుణ్యదినం. భారతీయ జనతా పార్టీ ప్రతీ సంవత్సరం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ, వీరుల త్యాగాలను గుర్తు చేస్తుంది," అని అన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమంలో భాగంగా హసన్పర్తి శ్రీ శివ రచన నర్సింగ్ హోమ్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు, మాజీ ఎంపీటీసీ పెద్ది మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి చల్లగుండ ప్రభాకర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు మేకల హరిశంకర్, మాజీ డివిజన్ అధ్యక్షుడు జీల సురేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోయడ రాజు, చల్వారి శంకర్, ఉపాధ్యక్షులు గోడిశాల మమత, భోగి సుజాత, తోకల రఘుపాల్ రెడ్డి, బలగాని రవీందర్ గౌడ్, కార్యదర్శులు దాది మధుసూదన్, దాట్ల సునీల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంట సత్యం, మట్టెడ సుమన్, ఆర్మీ శ్రీనివాస్, సురేందర్, అశోక్, కందుకూరి శ్రీకాంత్, ఇమ్మడి కరుణాకర్, మహిళా మోర్చా నాయకులు పబ్బు ఉమా, బూత్ అధ్యక్షులు పింగిలి ఉమారెడ్డి, యాటకాల రమేష్, బత్తిని సుమన్, మోడం రమేష్, అశోక్, చొక్కం మహేందర్, బీజేవైఎం నాయకులు నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ యాదవ్.



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా కోతులనడుమ గ్రామానికి చెందిన శ్రీకాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా సమాచారం హక్కు చట్టం ద్వారా తన వంతు కృషి చేస్తానని నా నియామకానికి సహకరించిన ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సతీష్ వై. సతీష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా విమెన్స్ కిక్ బాక్సింగ్ లీగ్‌లో జ్యోతి విద్యార్థుల ప్రతిభ




**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ చెందిన 9 మంది విద్యార్థులు నేహా నాగశ్రీ, వినీత,సహస్ర, శాన్విక, స్ఫూర్తి, అర్ఫా,స్నిగ్ధ శ్రీ, హరిణి, ఆరాధ్య ఈ సెప్టెంబర్ నెల 14 వ తేదీన వరంగల్ లో వరంగల్ జిల్లా అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా విమెన్స్ కిక్ బాక్సింగ్ లీగ్ లో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మోర సుమన్ మాట్లాడుతూ కిక్ బాక్సింగ్ లో ఇంతటి ప్రతిభ కనబరుస్తున్న జ్యోతి హై స్కూల్ విద్యార్థినులు నిజంగా అభినందనీయం క్రీడలలో అమ్మాయిలు ముందుకు రావడం సమాజానికి గర్వకారణం. కిక్ బాక్సింగ్ లాంటి క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయి. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థినులను ప్రోత్సహించడానికి మా అసోసియేషన్ ఎల్లప్పుడూ తోడ్పడు తుంది అని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు,అజిత,కోచ్ రామాంజనేయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాలయ పక్షం పితృదేవతల మహోత్సవం

**జగిత్యాల, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి**



భాద్రపద బహుళ పాడ్యమి నుండి ఆశ్వయుజ పాడ్యమి వరకు జరిగే మహాలయ పక్షాలు హిందూ సంప్రదాయంలో అపూర్వమైన స్థానం కలిగినవి. వేదకాలం నుంచే కొనసాగుతున్న ఈ ఆచారాలు, శ్రాద్ధకర్మలు పితృదేవతల తృప్తికోసమే కాక మన ఆరోగ్య ఆయుష్షుల పరిరక్షణ కోసమని శాస్త్రాలు చెబుతున్నాయి. గయాశ్రాద్ధం చేసామని వార్షిక శ్రాద్ధదినాలు మానేయడం శాస్త్ర సమ్మతం కాదని గ్రహించాలి. ప్రతి ఏటా తద్దినం పెట్టడం వలన పితృదేవతల ఆశీర్వాదబలం జాతకునికి ఆయుష్షు, ఆరోగ్యాల రక్షణగా నిలుస్తుందని స్మృతులు పేర్కొంటున్నాయి. సాధారణ శ్రాద్ధం మూడు తరాల పితృదేవతలకే పరిమితమైతే, మహాలయ పక్షాలలో జరిగే శ్రాద్ధకర్మలు ఏడు తరాల పితృవులు, గురువులు, దూర బంధువులు, అనాథమరణం పొందినవారు, కర్తతో సంబంధం లేని పితరులు సైతం తృప్తి చెందేలా ఉంటాయి. అందుకే కొంత శ్రమ అయినా మహాలయపక్ష శ్రాద్ధకర్మను తప్పనిసరిగా చేయాలని శాస్త్రం ఆజ్ఞాపిస్తోంది. పురాణప్రకారం దేవాసుర యుద్ధంలో మరణించిన యతులు, ఋషులు, దేవతలను స్మరించేందుకు మొదలైన ఈ ఆచారం కాలక్రమంలో శ్రాద్ధకర్మలలో ప్రధానమైన భాగంగా నిలిచింది. 'షణ్ణవతి' అనబడే 96 రకాల శ్రాద్ధదినాలలో మహాలయపక్షం ఒకటి. మనుస్మృతి ప్రకారం కృష్ణపక్షం పితృదేవతలకు పగలు, శుక్లపక్షం రాత్రి. అమావాస్య వారికి ప్రత్యేకమైన తిథి. సూర్యుడైన పరమాత్మ, చంద్రుడైన జీవాత్మలు ఏకం అయ్యే కాలమది. కనుక అమావాస్యనాడు మధ్యాహ్నం తర్వాతే శ్రాద్ధభోజనం వడ్డిస్తారు. అధర్వణవేదం ప్రకారం పితృదేవతలు భూమిపై మూడు విభాగాలలో ఉన్న ప్రద్యౌ అనే తేజోమండలంలో నివసిస్తారని, బృహదారణ్యకోపనిషత్ ప్రకారం చంద్రుని పైన తారా మండలంలో వసిస్తారని స్పష్టంగా పేర్కొనబడింది. పితృదేవతల తంతులో బ్రాహ్మణులే భోక్తలుగా ఉండటానికి కారణం వారి జీర్ణకోశంలోని వైశ్వానరాగ్ని సాక్షాత్ హవ్యవాహనుడైన అగ్నిదేవుడే కావడం. అందువలన వారు భుజించిన శ్రాద్ధభోజనం పితరులకు చేరుతుంది. నాడీగ్రంథాలు గురుగ్రహాన్ని జీవుడిగా, శనిగ్రహాన్ని ఆయుష్కారకుడిగా పేర్కొన్నాయి. కాబట్టి వార్షిక శ్రాద్ధాన్ని నిర్లక్ష్యం చేయడం కర్తకీ, అతని సంతానానికీ అనర్థాలను కలిగిస్తుందని గ్రహించాలి. శాస్త్రం కాకికి ప్రత్యేక స్థానాన్ని ఇచ్చింది. కాకి పిండం భుజించడం పితృదేవతలకు అత్యంత వేగంగా చేరుతుందని, అది పంచమహాయజ్ఞాలలోని భూతబలి కిందకీ వస్తుందని వేదవాక్యాలు నిర్ధారిస్తున్నాయి. కాబట్టి మహాలయపక్షాలలో పితృదేవతల శ్రాద్ధకర్మలు కేవలం ఆచారపరమైనవి కాదు, మన కుటుంబ ఆరోగ్యం, ఆయుష్షు, ఆధ్యాత్మిక శ్రేయస్సుకీ అత్యంత అవసరమైనవని గుర్తుంచుకొని ప్రతి హిందూ ఈ ఆచారాన్ని శ్రద్ధతో నిర్వర్తించవలసిన అవసరం ఉందని పండితులు సూచిస్తున్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన దినోత్సవాలు



**కొడిమ్యాల,సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి):**
కొడిమ్యాల మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాల యంలో ప్రత్యేక అధికారి శ్యామ్ ప్రసాద్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,పోలీస్ స్టేషన్లో ఎస్సై సందీప్,ప్యాక్స్ కార్యాలయంలో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు, గ్రామ పంచాయతీ కార్యాల యాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సంద ర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల శ్రీ చైతన్య విద్యార్థులు కిక్ బాక్సింగ్‌లో పథకాలు

**జగిత్యాల, సెప్టెంబర్17, ప్రజాజ్యోతి**



ఈనెల 14న వరంగల్ లో నిర్వహించిన అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 లో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల గౌరవాన్ని నిలబెట్టారు అని పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ అన్నారు విద్యార్థులు పాయింట్ ఫైట్ విభాగంలో పాల్గొని పలు పతకాలను సాధిం చారు. పతకాలు సాధించిన విద్యార్థులు బంగారు పతకం విహశ్రీ, వెండి పతకం లాస్య, తన్విక, తజ్ వెండి పతకం సభా, కాంస్య పతకం వాసుకి, కాంస్య పతకం మహాలక్ష్మి లు పథకాలు సాధించారు అని తెలిపరు ఈ విజయానికి శిక్షకుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి కారణమని పాఠశాల యాజమాన్యం అన్నారువీరికి ప్రత్యేకంగా శిక్షణ అందించిన పీఈటీలులు మమత ఆర్. ప్రశాంత్ లకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజేతలను అభినందిస్తూ, విద్యార్థులు చదువులోనే కాక క్రీడలలోనూ ప్రతిభ చూపించి పాఠశాలకి మరింత గౌరవం తేవాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

**జగిత్యాల, సెప్టెంబర్ 17,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలో ని ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల జగిత్యాల లో ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారిగా జంతుశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బోధన విధులు నిర్వహిస్తున్న పర్లపల్లి రాజుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 2025 సెప్టెంబర్ 5వ తేదీన మాదాపూర్ శిల్పకళా వేదికలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున కలవగా ఎమ్మెల్యే అవార్డు గ్రహీతను అభినందించారు .అదేవిధంగా కళాశాలలో వృక్షశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ శాతవాహన యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా,జువాలజీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా డాక్టర్ రాజు , కెమిస్ట్రీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా డాక్టర్ సాయి మధుకర్ శాతవాహన యూనివర్సిటీలో నియమించబడిన వీరందరిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అశోక్ ,చెరుకూరి శ్రీనివాస్ ,సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**జగిత్యాల,టౌన్, సెప్టెంబర్ 17,(ప్రజా జ్యోతి)**




భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన, విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా ఘనంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు . మాజీ ఆర్ స్ స్ ప్రచరక్ జింక రామాంజనేయులు మాట్లాడుతూ మోడీజీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని మీ అద్భుతమైన నాయకత్వంతో దేశప్రజలను ముందుకు తీసుకెళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు కోరారు. విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా అప్పటి కేంద్ర హోం మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం సర్కార్ మెడలు వంచిన రోజు అన్నారు. రజాకార్ రక్కసి మూకలను అణిచివేసిన రోజు నిరంకుశ,బానిసత్వ, రాచరిక , రాక్షస పాలన సంకేళ్ల నుండి తెలంగణా విముక్తి పొంది భారతమాత ఒడిలో చేరిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీ స్ రాజు, జింక రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లూ, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, చిట్లా గంగాధర్, దొందపటి జనార్ధన్ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, బండి సత్యనారాయన, రాజేందర్, %=oo% వీరన్న, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రియాయోగ ధ్యానంతో సాఫల్యవంతమైన జీవితం

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి)**



ప్రాచీన భారతీయ రుషి పరంపర నుంచి వరంగా వచ్చిన సనాతన క్రియాయోగ ధ్యానం అభ్యసించడం ద్వారా ఆనందకరమైన సఫలయ వంతమైన జీవితం సాధ్యమని శ్రీ రామచంద్ర మిషన్ ధ్యాన శిక్షకులు మంచాల కృష్ణ అన్నారు . బుధవారం జగిత్యాల పట్టణం లోని స్వామి వివేకానంద మిని స్టేడియం లో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా యువజన మరియు క్రిడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ఉచిత యోగ, ధ్యా నోత్సవము సాధన లో భాగంగా వాకర్స్, క్రీడాకారులు ఉత్సహం గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ అధ్యక్షుడు నేరెళ్ల వెంకన్న, సంత గౌతంరెడ్డి, మెరుగు శ్రీనివాస్,గంప ప్రసాద్,సుధాకర్ రావు,గౌరీ శంకర్,ప్రదీప్,నాగభూషణం, కృష్ణ,మహేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.